క్లుప్తంగా

బాధ్యతగా పనిచేయాలి


108 వాహనాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ ప్రకాష్

పాతపట్నం: అత్యవసర సమయాల్లో మరింత బాధ్యతగా పనిచేయాలని జిల్లా ఆరోగ్యశ్రీ డీసీ డాక్టర్ ప్రకాష్ సూచించారు. పాతపట్నం సీహెచ్‌సీలో ఉన్న 108 వాహనాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనం పనితీరు, పరికరాలు, ఎమర్జెన్సీ డ్రగ్ రికార్డు, సిబ్బంది రికార్డులు నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. ఫోన్ వచ్చిన వెంటనే స్పందించాలని స్పష్టం చేశారు. ఆయనతో పాటు మెడికల్ టెక్నీషియన్ కె.అఫీస్, పైలట్ గోపాల్ తదితరులు ఉన్నారు.

పేదలకు దుస్తులు వితరణ


దుస్తులు, పండ్లు పంపిణీ చేస్తున్న రాజశేఖర్

జలుమూరు: శ్రీముఖలింగంనకు చెందిన సామాజిక కార్యకర్త నాయుడు గారి రాజశేఖర్ నాయుడు ఫౌండేషన్ ద్వారా దసరా పురస్కరించుకొని శుక్రవారం పేదలకు వస్త్రాలు, పండ్లు, రేషన్ కిట్లు అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ మాట్లాడుతూ గత పదేళ్లుగా ఈ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాక్షురాలు శైలజ పాల్గొన్నారు.

ఆటో బోల్తా


బోల్తాపడిన ఆటో

హిరమండలం: మేజర్ పంచాయతీ హిరమండలంలో లగేజీ ఆటో శుక్రవారం బోల్తా పడింది. రహదారులు గోతులమయంగా ఉండడంతో అదుపుతప్పి ఆటో బోల్తా పడినట్లు డ్రైవర్ తెలిపారు. ప్రమాదంలో ఎటువంటి గాయలు అవ్వలేదు.

శ్రీముఖలింగంలో శమీ పూజ


పూజలు నిర్వహిస్తున్న పురోహితులు

జలుమూరు: ప్రసిద్ధ శైవక్షేత్రం శ్రీముఖలింగంలో దసరా శరన్నవరాత్రులు సందర్భంగా శమీపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పురోహితులు భూషణ శర్మ ముందుగా గణపతి పూజతో ప్రారంభించి స్వామివారికి ఏకవార అభిషేకాలు, అర్చనలు చేశారు. తులసి అమ్మవారికి పూజలు చేసి శరన్నవరాత్రుల విశిష్టతను వివరించారు.

జీఎస్టీ 2.0పై అవగాహన సదస్సు

ఆమదాలవలస: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జీఎస్టీ 2.0పై వ్యాపారులకు మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ 2.0 వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం ఎంపీడీవో రోణంకి వెంకటరావు మాట్లాడుతూ జీఎస్టీ 2.0 అమలు ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని సమగ్ర అభివృద్ధి పనుల కోసం వినియోగిస్తారన్నారు. ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్లు బి.వి.రమణమూర్తి, బుడుమూరు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. పన్ను విధానం సంబంధిత సాంకేతిక అంశాలను వివరిస్తూ వ్యాపారులకు ప్రయోజిక ఉదాహరణలతో మార్గదర్శనం అందించారు. పన్ను చెల్లింపులో జాప్యం లేకుండా, సరైన విధానంలో రిజిస్ట్రేషన్ రిటర్నులు దాఖలు చేయడం వంటి విషయాలను విశదీకరించారు. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ఈ సదస్సులో పాల్గొని వ్యాపారులు అనుసరించాల్సిన చట్టబద్ధ మార్గాలను సూచించారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ మండల అధికారులు, వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

ఆమదాలవలస: ఈనెల 5వ తేదీన పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించే కళాకారుల సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘ అధ్యక్షుడు పేడాడ ధనంజయరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం కళా ప్రదర్శనలు లేక వృద్ధాప్యంతో ఇబ్బందులు పడుతున్న వృద్ధ కళాకారులకు చేయూత, కళాకారుల సంక్షేమ సంఘం శాఖను ముందుకు నడిపేందుకు, కార్తీక మాస వనభోజనాలు తదితరాంశాలపై విపులంగా చర్చించేందుకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.


పాతపట్నం: కాగువాడ వద్ద ఉధృతంగా మహేంద్రతనయ


బూర్జ: నారాయణపురం ఆనకట్ట వద్ద నాగావళి ప్రవాహం


కొత్తూరు మండలంలోని కుంటిభద్ర రోడ్డు మీద నుంచి ప్రవహిస్తున్న వరద నీరు

అంతా నీటిలోనే..!


పోలాకి: ఉధృతంగా ప్రవహిస్తున్న ఉప్పగెడ్డ

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు వరద నీటిలో మునిగిపోయాయి. వంశధార నదిలో నీటి ఉధృతి పెరుగుతుండదంతో పరివాహక ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. నాగావళిలో పెరుగుతున్న నీటితో గండ్లు పడే ప్రమాదం ఏర్పడింది. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో మహేంద్రతనయలో వరద నీరు క్రమేపీ పెరుగుతోంది. ఈదురు గాలులతో కురిసిన వర్షంతో వరి, మొక్కజొన్న, అరటి, బప్పాయి పంటలు నేలకొరిగాయి. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వైద్యాధికారులు ప్రభావిత గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

\- సాక్షి నెట్‌వర్క్

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి


వరద ముంపుపై చర్చిస్తున్న ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి

జలుమూరు: వంశధారకు వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సూచించారు. మండలంలోని కొమనాపల్లి, సురవరం తదితర గ్రామాలను సందర్శించి పలు సూచనలు చేశారు. ప్రధానంగా నదీతీర ప్రాంత గ్రామాల ప్రజల భద్రతకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసే బాధ్యత అధికారులదేనన్నారు. అవసరమైతే ఆహారం, వైద్య శిబిరాల నిర్వహించాలని, గర్భిణులు, స్త్రీలు, వృద్ధులు, చిన్నారులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వరద ప్రవాహం పెరుగుతున్న దృష్ట్యా వాగులు, కాలవల వద్దకు వెళ్లకూడదన్నారు. ఆయనతో పాటు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, తహసీల్దార్ జెన్ని రామారావు, అడిషనల్ డీఎం అండ్‌హెచ్‌వో తాడేల శ్రీకాంత్ ఉన్నారు.


పోలాకి: డీఎల్‌పురం వద్ద కొట్టుకుపోయిన ఆక్వా చెరువుల రహదారి


కొత్తూరు: కర్లెమ్మ సమీపంలో నేలకొరిగిన అరటి పంట


పాతపట్నం: చంగుడిలో నీట మునిగిన వరిపంట


కొత్తూరు: మాతలలోకి చేరిన వరద నీరు


కొత్తూరు: కర్లెమ్మ వద్ద నేలకొరిగిన జొన్నపంట


బూర్జ: అన్నంపేట వద్ద నేలకొరిగిన వరిచేలు


బూర్జ: అల్లెన గ్రామంలో వైద్య శిబిరం


పాతపట్నం: చంగుడి రహదారిపై నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న అధికారులు


పాతపట్నం: నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తున్న అధికారులు


హిరమండలం: వర్షాలతో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం


పాతపట్నం: హరిజన గోపాలపురంలోకి చేరిన వరద నీరు


కొత్తూరు: బడిగాంలో దెబ్బతిన్న పత్తి పంట


పాతపట్నం: పాతపట్నం కాజ్‌వేపై పారుతున్న మహేంద్రతనయ


ఆమదాలవలస: చెవ్వాకులపేటలో గ్రామస్తులను అప్రమత్తం చేస్తున్న తహసీల్దార్ రాంబాబు


హిరమండలం: గులుమూరులో పంట పొలాలను పరిశీలిస్తున్న ఏవో సంధ్య తదితరులు


జలుమూరు: కొమనాపల్లి వద్ద వంశధార నీటి ప్రవాహం


సారవకోట: నౌతళ సమీపంలో నీట మునిగిన తంపర భూములు


మెళియాపుట్టి: కేరాసింగిగూడ రహదారిలో విరిగిపడిన కొండ చరియలు


సారవకోట: సప్టా పైనుంచి ప్రవహిస్తున్న రంగసాగరం


కొత్తూరు: కుంటిభద్ర పెద్దవీధిలోకి వచ్చిన వరద నీరు

అన్నదాతను ఆదుకోవాలి


రెడ్డి శాంతి

హిరమండలం: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే స్పందించి అన్నదాతలను ఆదుకోవాలని వైఎస్సార్‌సీపీ క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. వరద నీరు పెరగడంతో నదీతీర గ్రామాల్లోని పంటపొలాలు ముంపునకు గురయ్యాయన్నారు. ఈ వర్షాలతో రైతాంగానికి అపార నష్టం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే నష్టానికి పరిహారాన్ని తక్షణం ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

కార్యకర్తలే పార్టీకి మూల స్తంభాలు


మాట్లాడుతున్న ధర్మాన కృష్ణ చైతన్య


పోలాకి: కార్యకర్తలే వైఎస్సార్‌సీపీకి మూల స్తంభాలని, కూటమి ప్రభుత్వంలో అన్యాయానికి గురైన ప్రతి ఒక్కరికీ డిజిటల్ బుక్ సాక్షిగా న్యాయం చేస్తామని పోలాకి జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రీజనల్ కో-ఆర్డినేటర్ ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. మండలంలోని బొద్దాం, రహిమానుపురం, కోడూరు పంచాయతీలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో 'కార్యకర్తలతో కృష్ణచైతన్య' అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వనవిష్ణుపురం గ్రామంలో జరిగిన ఘటనను బూచిగా చూపించి పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలను పోలీసులు కేసుల పేరుతో వేధించటం మానుకోవాలన్నారు. వన్‌సైడ్ పోలీసింగ్ ద్వారా శాంతిభద్రతలు నిలబడవని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కరిమి రాజేశ్వరరావు, మండల పరిషత్ సలహాదారు ముద్దాడ భైరాగినాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కణితి కృష్ణారావు, నాయకులు చింతాడ ఉమామహేశ్వరావు, రెంటికోట త్రినాథరావు, కె.లక్ష్మణరావు, సాలిన నగేష్‌కుమార్, సనపల సోమేశ్వరరావు, దుర్రు అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దసరా


పాతపట్నం: కుంకుమ పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

జిల్లాలోని అన్ని గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో దసరా వేడుకలు గురువారం నిర్వహించారు. ఉత్కలాంధ్రుల ఆరాధ్య దైవం నీలమణి దుర్గ అమ్మవారి ఆలయంతో పాటు పలు ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు చేపట్టారు. వేకువజాము నుంచి ఆలయాలకు భక్తులు బారులుతీరారు. వర్షంలోనే వాహన పూజలు నిర్వహించుకున్నారు. పాతపట్నంలో నీలమణి దుర్గ అమ్మవారిని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి దర్శించుకుని, యాగశాలలో కుంకుమ పూజలు చేశారు.

\- సాక్షి నెట్‌వర్క్


హిరమండలం: ఎల్ఎన్‌పేట విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పూజలు నిర్వహిస్తున్న విద్యుత్ సిబ్బంది


నరసన్నపేట: చెన్నాపురంలో దేవీ విగ్రహం వద్ద పూజల్లో పాల్గొన్న మహిళలు

క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు కృషి


క్రీడాకారులను అభినందిస్తున్న రవికుమార్

ఆమదాలవలస: క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు తన వంతు కృషి చేస్తానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. సెప్టెంబర్ 28, 29 తేదీల్లో ఏలూరులోని ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో వివిధ కేటగిరీల్లో విజయం సాధించి పతకాలు పొందిన క్రీడాకారులను ఆమదాలవలసలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం సత్కరించారు. ఆయనతో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తల శ్రేయస్సుకు ప్రాధాన్యం

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్


మాట్లాడుతున్న ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: కార్యకర్తల సంక్షేమం, శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు మాజీ డిప్యూటీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. కార్యకర్తలతో నేరుగా మాట్లాడేందుకు పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య వినూత్నంగా 'కార్యకర్తలతో కృష్ణ చైతన్య' కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని నడగాంలో కృష్ణదాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలకు అన్నివిధాలుగా అండగా ఉంటామన్నారు. కూటమి పాలనలో దోపిడీలు, దౌర్జన్యాలు, లూటీలు, అకృత్యాలు పెరిగాయని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రతీ కార్యకర్తనూ స్వయంగా కలుస్తామన్నారు. కూటమి పాలనలో కార్యకర్తలకు జరిగిన అన్యాయాలు అన్నింటికీ బదులు తీర్చుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, మాజీ జెడ్పీటీసీ చింతు రామారావు, పార్టీ నాయకులు రాజాపు అప్పన్న, బార్ల వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే శుక్రవారం సాయంత్రం కంబకాయలో కార్యకర్తలతో కృష్ణ చైతన్య సమావేశమయ్యారు. కార్యక్రమంలో నాయకులు పాగోటి ప్రభాకర్, పాగోటి భరద్వాజ్, విష్ణు, రావాడ రామారావు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి



గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

బూర్జ: గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో ఆర్.తిరుపతిరావు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పెద్దపేట ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ ఆవరణలో డైరెక్టర్ నూక సన్యాసిరావు ఆధ్వర్యంలో, మదనాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు ఆధ్వర్యంలో, అన్ని సచివాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో గాంధీ జయంతి వేడుకలు చేపట్టారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.